

# మనుషులు

అక్కినేని కుటుంబరావు

మా రమణ లేడూ? వాడంత తలతిక్క మనిషిని నేనెక్కడా చూడలా అందుక్కారణం వాడంత తలతిక్కగా వుండడానికి కాదు నేనెక్కడా చూడకపోవడానికి - బహుశా వాడంత తల తిక్క మనిషి మరొకడు వుండి వుండడనినా వుద్దేశ్యం

అసలు ఈ తల తిక్క అనే మాట వాడి విషయంలో సరిపోతుందా లేకపోతే వాడంత పనికిమాలిన వాడు మరొకడు లేడు అంటే సరిపోతుందా అనే విషయం నాకు చాలా యేళ్ళుగా అపరిష్కృతంగా వుంది అందువల్ల వాడి గురించి మీకు చెప్పాలంటే వాడొక పనికిమాలినవాడూ అదే విధంగా తలతిక్కవాడూ కూడా అని చెప్పాలి

అసలు ఖచ్చితంగా మాట్లాడుకోవాలంటే వాడంత తల తిక్కవాడు కాబట్టే పనికిమాలిన వాడయ్యాడనీ లేదా అంత పనికిమాలినతనం వల్లే వాడంత తలతిక్కగా తయారయ్యాడనీ అర్థం చేసుకోవచ్చు

లేకపోతే ఎంత పనికిమాలినవాడు గాకపోతే అందాని కందం గుణానికి గుణం అన్నిటికన్నా మిన్నగా బోల్డంత ఆస్తీ ఉన్న స్నేహలత నిన్ను ప్రేమిస్తున్నా రమణా అంటే నాలో ఏం చూసి ప్రేమిస్తున్నావ ని అడుగుతాడా?

సరే అడిగాడు ఆ పిల్ల కోపం తెచ్చుకోకుండా ఎలాగో తమాయించుకొని ఏదో చెప్పింది నాకవన్నీ గుర్తుండవు అసలా విషయం తల్చుకుంటేనే నా కడుపు మండుతుంది

నన్నంటే నా అందాన్ని చూశా? అన్నాడట! వీడి అందమూ వీడూ పాడుగాను

నా ఆస్తిని చూశా అన్నాడట ఆ అమ్మాయి ఆస్తితో పోలిస్తే వీడికి ఆస్తి వున్నట్టేగాదు ఇరవై అయిదువేల ఆస్తీ పాతికవేల అప్పులూను!

నా బావల్ని ఇష్టపడుతున్నావా? అని అడిగాడట

నేనంటున్నానని కాదు మీకు మాత్రం వళ్ళు మండటంలా!

బంగారంలాంటి పిల్ల ఎందుకులెండి! చెప్పుకుంటే సిగ్గు

ఆ పిల్ల నీ తలతిక్కని చూసి అని చెప్పుండ వలసింది అని నేనన్నప్పుడు వాడు ఎగిరి గంతేసి ఆ మాటే అనుంటే వెంటనే మా పెళ్ళి అయుండే దన్నాడు

వాడు సరదాకి ఆ మాటా ఈ మాటా మాట్లాడే రకంకాదు వాడేదన్నా అది వాడు సీరియస్‌గా అంటున్నాడనే అనుకోవాలి

అలా వాడు ఆ పిల్లని బెదరగొట్టి మరో పిల్లను పెళ్ళి చేసుకున్నాడు ఈ పిల్ల అన్ని రకాలుగా ఆ పిల్ల ముందు దిగదుడుపే

ఏమిటిరా? ఆ పిల్లనొద్దన్నావంటే సరే యింతకన్నా మంచి పిల్లని పెళ్ళాడ్తావేమో అనుకున్నాం మేమంతా ఈ పిల్లనా పెళ్ళాడతావూ? అని నిష్కర్షగా మొఖం మీదే అడిగేశాను

మరొకడ్ని మరొకడ్ని అయితే అలా అడగలేంగా! కాని వీడి ముందు మనం మొగమాటంగా వుండక్కర్లేదు లెండి

చెట్టంత మనిషి నిలేసి అంత మాటడిగితే వాడి మొఖం మీద చిన్నమెత్తు బాధన్నాలేదు పైగా కిలకిలా నవ్వు అసలు వాడి నవ్వు ఎలా వుంటుందో మీకు తెలియదు మీ మొఖం మీద వాడు నవ్వితే తప్ప తెలుసుకోలేరు

మనం వాడిని తెలివి తక్కువ వాడంటామా? వాడానవ్వు నవ్వుతాడు మనకి సందేహం వస్తుంది తెలివి తక్కువవాడు వాడా? మనమా? అని అలా నవ్వుతాడన్న మాట!

సరే పెళ్ళి విషయం చెప్తున్నా గదూ! చివరికి ఆ పిల్లనే ఏ పిల్లనీ నాస రకంగా వుంటుందన్నానో ఆ పిల్లని పెళ్ళి చేసుకున్నాడు

నీకు జీవితంలో సుఖపడాల నుండదేమిటిరా అన్నానోసారి

అందుకేగా మీ సలహాలేమీ వినకుండా పెళ్ళాడింది అని నవ్వుతాడు

ఇప్పుడు సుఖంగా వున్నావా అన్నాను

నిస్సందేహంగా అన్నాడు

సుఖం ఎక్కడ్నుంచొస్తుంది -

పెళ్ళాం విషయమే తీసుకుందాం పెళ్ళాం అందంగా వుండి చెప్పినమాట విని వేళకింత పెట్టే కష్టమూ సుఖమూ తెలుసుకునేదయితే సుఖమే గదా!

వాడికి చాలదు

ఏం కావాలి యింకా? అని నేను నరాలు తెంపుకుని అడుగుతాను

వాడు ఏకబిగిని లక్ష చెపుతాడు ఆ లక్షలో ఒక్కటీ పనికొచ్చేదుండదు ముఖ్యంగా వాడు భార్యతో సుఖపడుతున్నానంటున్నాడు కాబట్టి దానిలో సందేహంలేదు వాడు సుఖపడుతున్నదీ వాడికి నచ్చిందీ ఏమిటాఅనీ నేను ఆర్నెల్లు వాడింట్లో తిష్ఠ వేసి మరీ కనిపెట్టిందేమిటంటే వాడన్న ప్రతి దానికీ ఆవిడా ఆవిడన్న దానికి వాడూ - వాదనలేసుకుంటారు

ఉదాహరణకి వాడు తెలుగులో చలాన్ని మించిన రచయిత లేడు అంటాడనుకోండి అదీ వాడు ఎవరితోనో అంటూ వుంటాడు ఈవిడ వెంటనే కొడవటిగంటిని మరిచిపోతున్నావు అంటుంది

ఇక మన పని సరి!

వాళ్ళిద్దరూ మనల్ని మరిచిపోతారు మనకిక మూడు కర్తవ్యాలుంటాయి

ఒకటి వాళ్ళతోపాటు ఆ చర్చా స్రవంతిలో మునగడం

రెండు నిర్లిప్తంగా వాళ్ళని చూస్తూ కూర్చోవడం

మూడు వెంటనే లేచి వెళ్ళిపోయి రెండు రోజుల తర్వాత రావడం

ఏమాట కామాటే చెప్పుకోవాలంటే ఆవిడలో ఈ చర్చించే గుణాన్ని మినహాయిస్తే మంచిదే నీ వాళ్ళు నావాళ్ళు అనే తేడా లేకుండా అందర్నీ ఆప్తులుగా చూస్తుంది పూర్తిగా మా పనికి మాలినవాడి వరసే!

నాకు వాళ్ళని తలుచుకుంటే కంపరం కల్గే దెక్కడంటే యిద్దరికీ సంపాదన సయించదు ఎప్పుడూ ఏదో ఓ ఇబ్బంది పడుతూనే ఉంటారు యిద్దరూ వుద్యోగస్తులే గదా! అయినా ఇబ్బందే ఓ బరువు బాధ్యతలేంలేవు నన్నడిగితే వాళ్ళీపాటికి మూడిళ్ళు ఆరు స్థలాలు కొనవచ్చు వుహూ - ఒక్క చోటు కూడా ఒక్క స్థలమూ కొనలా పైడిల్లో సత్రవ ఏ రోజూ ఆ యింట్లో యిద్దరికి తగ్గకుండా కొత్తవాళ్ళుంటారు వాళ్ళు పోనీ ఆయన తమ్ముడో ఆవిడ తమ్ముడో కాకపోయినా బంధువులు కూడా అయుండకపోవచ్చు! అంత లెక్కలేకుండా వున్నవాళ్ళకి జీతాలేం చాల్తాయ్! అదేమంటే స్నేహం అంటారు ఎంతయినా బంధువులకయితే ఓక లిమిటుంటుంది స్నేహాలకేముంది! నువ్వు తెలివి తక్కువ్వాడివైతే ప్రతివాడూ స్నేహం పేరు చెప్పి నిన్ను వాడుకొనేవాడే!

అదే అయింది వీళ్ళ విషయంలో

ఆ మధ్య ఓ అర్ధరాత్రి వచ్చి నిద్ర లేపాడు

వాడి దగ్గర డబ్బుల్లేవు

అర్జంటుగా రెండు వేలు కావాలి

ఎందుకు అన్నాను మత్తుగా

నా మత్తంతా దిగేలా చెప్పాడు

చిన్ననాటి స్నేహితు డొకడు యిల్లు కట్టుకుంటున్నాడు చాలా కష్టాల్లో వున్నాడట వీడికి వుత్తరం రాశాడట! ఎలాగైనా ఓ రెండు వేలు సర్దితే ఓ ఆర్నెల్లో పండగలు రాగానే పంపిస్తాడట!

నేనన్నాను యిక యింట్లో ఖర్చుగాక వూళ్ళంట కూడా డబ్బులు పంపి కష్టాలు తీరుస్తావన్న మాట అని!

తన దగ్గర సమయానికి లేకగాని లేకపోతే ఈసరికే పంపేవాడట యింతకుముందు అప్పుడప్పుడు ఎవరన్నా అడిగితే పంపేవాడట!

సరి

అప్పుందింది యిక వూళ్ళనించి ఉత్త-

లొస్త్రయ్ డబ్బు పంపమని పోస్టాఫీసుకి దగ్గరగా వుండు ఆ వుత్తరాలు అందుకోడం కోసం డబ్బు మనియార్డరు చెయ్యడం యిదే సరిపోతుంది అని నోటికి వచ్చిందంతా వాగాను ఎంత వాగినా ప్రయోజనంలేదు 'రాత్రికి రాత్రి డబ్బిస్తావా చస్తావా అని పీకలమీద కూచున్నాడు యివ్వడానికి నాకేం యిబ్బంది నా దగ్గర డబ్బూ వుంది. ఫస్టుకెలాగూ వాడివ్వనే యిస్తాడు. అయినా 'అది గాదురా' అన్నాను.

"వంద మాటలనవసరం. నువ్వు డబ్బిస్తావు. నేను వెళ్తాను" అన్నాడు.

ఆ మాట నిజమే నేనసలు మొత్తుకునేదదేగా' వాడికేది తోస్తే అది చేస్తాడు ఒకడు చెప్పేది వినడు

సరే వాడు డబ్బు తిరిగిస్తాడనే మాట నమ్మొచ్చా' అన్నాను డబ్బిస్తూ

వాడు తిరిగిస్తాడని నేను పంపడంలా చిన్ననాటి స్నేహితుడు. ఇద్దరం కలసి ఎన్ని ఆటలు ఆడుకున్నాం. స్కూలుకెళ్తూ వస్తూ ఎన్ని కబుర్లు చెప్పుకొనే వాళ్ళం. ఎన్ని కలలు కనేవాళ్ళం. వాడు యిబ్బందిలో ఉన్నానని వ్రాశాడు. నేను పంపుతాను" అన్నాడు.


సరే మరి నువ్వు యిబ్బందిలో వున్నావుగా' అన్నాను

నేనేం యిబ్బందిలో వున్నాను? అంటాడు

వాడి యిబ్బందిలో వున్నాడని మనం తెలుసుకోవాల్సిందే గాని వాడనుకోడు

అదేమంటే మీరంతా వున్నారుగా నాకేం యిబ్బంది' అంటాడు.


నాకు బుర్రలో మెరుపు మెరిసింది.



# "గర్భిణీలు! చిగుళ్ల జాగ్రత్త!"

సత్యవతి సన్నగా ఉంటుంది ఈ మధ్య మరీ నీరసంగా కనిపిస్తుంది పెండ్లి అయి సంవత్సరం అయింది మొదటిసారి దాంపత్యపు పంట పండబోతోంది ఆమె మూడవనెల గర్భిణి! తొలిసారి తల్లి కాబోతున్నందులకు ఎంతో ఆనందంగా ఉండవలసిన ఆమె దిగులుగానూ భయంగాను ఉంటుంది అది గమనించిన భర్త లాలనగా కారణం అడిగాడు ఆమెకు చిగుళ్ల నుండి రక్తం వస్తున్నట్లు నోటిలో ఒక వైపు చిగురు క్యాన్సర్ కండలా పెరుగుతున్నట్లు తెలిసింది దానివల్ల పుట్టబోయే శిశువుకు ఏం ప్రమాదం జరుగుతుందోనని భయంగా ఉన్నట్లు బాధపడింది

సత్యవతి లా అందరిలో కాకున్నా కొందరి స్త్రీలలో గర్భం దాల్చిన మూడవనెల నుండి పంటి చుట్టూ ఉండే చిగుళ్లలో మార్పు మొదలవుతుంది




మొదట చిగుళ్ళు ఎర్రబడతాయి ఈ ఎర్రదనం ముఖ్యంగా పంటికి – పంటికి మధ్యన ఉండే చిగుళ్ల భాగంలో జరుగుతుంది తరువాత చిగుళ్ళు మెత్తబడతాయి బ్రష్ చేసుకొనేటప్పుడు జామ - యాపిల్ లాంటి పండ్లు తినేటప్పుడు రక్తం స్రవించడం మొదలవుతుంది నెమ్మదిగా విశ్రాంతి తీసుకొనే సమయంలో కూడా రక్తస్రావం కనిపిస్తుంది

కాని సత్యవతి లా పుట్టబోయే శిశువుకు ఏదో జరుగుతుందని ఏదో ఏదో ఊహించుకోవడం కంగారు పడడం అనవసరం ఎందుకంటే స్త్రీ గర్భానంతరం ఆమె శరీరంలో హార్మోనులు మార్పుకు లోనవుతాయి ఆ మార్పుల ఫలితంగానే చిగుళ్ళు ఎర్రబడి రక్తం స్రవిస్తుంది స్త్రీ ప్రసవానంతరం ఈ చిగుళ్ల వాపు నెమ్మదిగా తగ్గిపోతుంది కాని గర్భం ధరించగానే సకాలంలో దంత వైద్యుని సంప్రదించినా చిగుళ్లలో వచ్చే మార్పులను పూర్తిగా అరికట్ట లేకపోయినా కొంతవరకు వాటి తీవ్రత ను తగ్గించవచ్చు!

గర్భిణీలలో హార్మోనుల ఫలితంగానే చిగుళ్ళు వ్యాధిగ్రస్తమయినా దానికి ఎక్కువగా దోహదం చేసేది నోరు – దంతాల పరిశుభ్రతయే! గర్భిణీగా ఉన్నపుడు మిగతా శరీరం గురించి ఎంత జాగ్రత్త వహిస్తామో నోటి గురించి అంతే శ్రద్ధ వహించాలి ముఖ్యంగా పళ్లకు చిగుళ్లకు మధ్య ఏర్పడే గార ను దంత వైద్యుల ద్వారా తొలగించుకోవాలి

గర్భిణీలలో చిగుళ్ళు రక్తం చిందడమే గాక భయం కొలిపేలా కండ లాగా పెరుగుతుంది ఈ కండ నెమ్మదిగా పెరుగుతుంది కాని ఎటువంటి నొప్పి ఉండదు ఒక గడ్డ కంటే ఎక్కువగా రావడం అరుదు చాలామంది వీటిని క్యాన్సర్ గడ్డలు గా భ్రమపడతారు ఎందుకంటే సర్జరీ ద్వారా వీటిని తొలగించినా తిరిగి నెమ్మదిగా పెరుగుతాయి కాని ప్రసవానంతరం ఆశ్చర్యం కొలిపేలా అవే కరిగి పోతాయి

గర్భిణీలలో చిగుళ్ళు ఎఱ్ఱబడినా రక్తం చిందుతున్నా డెంటల్ సర్జన్ ను సంప్రదించి స్కేలింగ్ చేయించుకోవాలి దంత వైద్యులు లేని చోట స్త్రీలు బి –32 బిళ్లలను పొడుం చేసి ఆ పొడుంతో పై చిగుళ్లను క్రిందికి; క్రింది చిగుళ్లను పైకి మర్దన చెయ్యాలి అలా రోజుకు రెండు – మూడు సార్లు చెయ్యవచ్చు ప్రతిరోజు 500 మి గ్రా ల విటమిన్ సి ని పది రోజులపాటు సేవించాలి రాత్రి పడుకొనే ముందు ఉప్పు నీటితో నోటిని బాగా పుక్కిలించి ఉమ్మియ్యాలి

– డా డి ఎ సత్యనారాయణ

## మనుషులు

వాడు యిల్లు కట్టుకుంటూ యిబ్బందిలో వున్నానంటున్నాడు నీకిల్లు కాదు కదా స్థలం కూడా లేదు అయినా అప్పు చేసి పంపుతానంటావేమిటి? అన్నాను

మనం పంపే వెధవ రెండు వేల రూపాయల కోసం వాడి జీవితాన్ని లెక్కలడుగుతామా! యివ్వు వెళ్తాను అన్నాడు

నాకు ముందే తెలుసు ఎన్ని మాట్లాడినా వాడితో వాదనలో నెగ్గలేం మహానుభావులు అననే అన్నారు గదా మొండివాడు రాజుకన్నా బలవంతుడని!

నేను రెండు వేలిస్తూ పంటలు రాగానే పంపమని గట్టిగా రాసి పంపు అన్నాను

వాడు నవ్వాడు అదే నవ్వు

నాకు చిరాకేసి వాడెళ్లాక కూడా అరగంట నిద్రపట్టలా

యిది జరిగి సంవత్సరం దాటింది

ఏరా నీ చిన్ననాటి స్నేహితుడు డబ్బు వాపసు చేశాడా? అనడిగా మొన్నో రోజు

నవ్వాడు

అంటే వాడు పంపలేదన్నమాట

వాడి అడ్రసిటివ్వు? అన్నాను

ఎందుకు? అన్నాడు

ఒక ఉత్తరం రాసి పడేస్తా అన్నాను

ఏమని

నాకు చిరాకుగా వుంది అయినా ఓపిగ్గా డబ్బు పంపమని అన్నాను

వద్దు అన్నాడు

ఎందుకనీ? అంతెక్కువగా ఉన్నాయా డబ్బులు అన్నాను నాకు తెలుసు ఈ మధ్య వాడు చాలా యిబ్బందులకు దగ్గరవుతున్నాడు ఆవిడ వత్తి మనిషి కూడా కాదు అసలందుకేగా ఆ ప్రైవేటు కంపెనీ వాళ్ళు ఆవిడ వుద్యోగం తీసేసింది

తర్వాత వాడికీ నాకూ జరిగిన ముప్పావు గంట చర్చ మీకనవసరం విషయం ఏమిటంటే ఆ చిన్ననాటి మిత్రుడు డబ్బు అడిగేటప్పుడే నోటు కూడా రాసి పంపాడట వాడెవ్వడో ఘనుడే మనవాడి సంగతి బాగా ఎరిగిన వాడే! వీడూ వీడికి తగినట్టే ఆ నోటు వాపసు పంపుతూ నీ దగ్గరున్నప్పుడు పంపు యిబ్బందిపడకు అని రాశాడట!

ఇక వాడు పంపడు

వీడు అడగడు

మధ్యలో మీరూ నేనూ బుర్ర పగలగొట్టుకోవడం ఎందుకూ దండగమారి వ్యవహారం! అయినా నాకు బుద్ధిలేక

ఒరే! వాడు నీకు డబ్బు పంపమని రాయడమ్మేనా అంతకుముందు వుత్తరాలేమన్నా రాసేవాడా? అన్నాను

నెలకీ రెండ్నెల్లకీ రాస్తూనే వుండేవాడు అన్నాడు

మరిప్పుడేమని రాస్తున్నాడు ఫలానాప్పుడు పంపుతాననేమన్నా రాస్తున్నాడా? అన్నాను

వాడు నవ్వి అన్నాడు గదా

నేను డబ్బు పంపిన దగ్గర్నుంచి యిక వుత్తరాలు రాయడం మానేశాడు □